క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఉట్నూర్‌రూరల్: గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు భుక్య జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తగూడ నుంచి ఉట్నూర్ ప్రధాన చౌరస్తా మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ యువ సమ్మేళనంలో పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

'అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలో సర్వే నంబర్ 72లోని కుమురం భీం గూడలో నివాసం ఉంటున్న మహిళల పట్ల కొడప సానేరావు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో సరికాదని పలువురు మహిళలు అన్నారు. సోమవారం కుమురం భీం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సోనేరావు చేసిన వ్యాఖ్యలతో ఎంతో మానసిక వేదనకు గురయ్యామన్నారు. అందుకే పోలీస్‌స్టేషన్ వరకు లాక్కొని వెళ్లడం జరిగిందని తెలిపారు. సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మహిళ (తుడుందెబ్బ) విభాగం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

దేశ విభజన మర్చిపోలేము

బోథ్: దేశ విభజనను భారత ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో దేశ విభజన భయానక దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నోటికి నల్ల రిబ్బన్ ధరించి మౌన ప్రదర్శన చేపట్టారు. దేశ విభజన జరిగినప్పుడు లక్షలాదిగా భారతీయులు మృతి చెందారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడె మానాజీ, సూర్యకాంత్ గిత్తే, మాధవ్ రావు ఆమ్టే, అశోక్ రెడ్డి, జక్కుల వెంకటేశ్, చాబంతుల కృష్ణ, బోరు రవీందర్, రంజిత్, బారె భోజన్న పాల్గొన్నారు.

పౌరస్మృతి బిల్లును రద్దు చేయాలి

ఎదులాపురం: ఉమ్మడి పౌరస్మృతి బిల్లును రద్దు చేయాలని సోమవారం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ముడుపు నళినిరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ముస్లిం, మైనార్టీ మహిళలను హిందువులుగా మార్చడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, అవసరమైతే మహిళ రక్షణ బిల్లులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా కార్యదర్శి అమీనాఖాన్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎస్.కృష్ణవేణి, కోశాధికారి పి.రుక్మిణి, సునీత, పూజ, ఇస్రాత్, రేష్మా, భాను పాల్గొన్నారు.

వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

ఇంద్రవెల్లి: ఆశ్రమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు వసతులు కల్పించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పిట్టబొంగరం ఆశ్రమ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సరిపడా మరుగుదొడ్లు లేవని, సోలార్ హిట్ వాటర్ సిస్టం పని చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ట్రైబల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, మాజీ ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, సిడాం లాల్ షావ్ పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్ ద్వారా ఇంటి పన్ను వసూలు

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(కె)లో సోమవారం డిజిటల్ పేమెంట్ ద్వారా ఇంటి పన్నుల వసూలును సర్పంచ్ గాడ్గే మీనాక్షి ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఇంటి పన్నులు చెల్లించే విధంగా రూపొందించారు. దీంతో గ్రామస్తులు సులువుగా ఇంటి పన్ను చెల్లించవచ్చని తెలిపారు. ఈ విధానంతో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గే సుభాష్, ఉప సర్పంచ్ వర్షతాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిరిచెల్మలో భక్తుల సందడి

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మ పురాతన మల్లికార్జున ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చెరువు మధ్యలో ఆలయం ఉండడం, ఆలయం చుట్టూ నీరు చేరడంతో తెప్పల ద్వారా ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు.

అనర్హులకు ఇళ్ల స్థలాలు

- ఎంపికలో గందరగోళం
- అర్హులకు దక్కని చోటు
- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు


గ్రామసభను బహిష్కరిస్తున్న గ్రామస్తులు (ఫైల్)

ఇచ్చోడ: మండలంలోని అడెగాం(కె) పంచాయతీ పరిధిలో భీమన్న గుట్ట వద్ద ఇళ్ల స్థలాల ఎంపికలో గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల జాబితాలో అర్హులకు చోటు దక్కకుండా అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. గతంలో అడెగాం(కె)లో నిర్వహించిన గ్రామసభలో గందరగోళం జరగడంతో అధికారులు గ్రామసభను వాయిదా వేశారు. అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామస్తులు జిల్లా అధికారులకు విన్నవించారు. మూడు రోజుల క్రితం 140 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. దీంతో ఒక్కసారిగా గ్రామమంతా భగ్గుమంది. జాబితాలో అర్హులకు చోటు దక్కపోవడం, అనర్హులకు స్థలాలను కేటాయించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడెగాం(కె) పరిధిలో 10 ఎకరాల భూమితో పాటు పక్కా ఇల్లు ఉన్నవారికి ఎందుకు కేటాయించారని ప్రశ్నిస్తున్నారు. అధికారులు మామూళ్లు తీసుకొని కేటాయించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ సర్పంచ్ తన సమీప బంధువులు, అనర్హులకు ఇంటి స్థలాలు ఇప్పించడంతో పాత్ర పోషించినట్లు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపించి అనర్హులను జాబితా నుంచి తొలగించి, అర్హులకు మాత్రమే పట్టాలు పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ తుకారాంను వివరణ కోరగా.. ఈ జాబితా గతంలోనే రూపొందించిందని, విచారణ జరిపించి ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.

కుష్ఠు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు


మాట్లాడుతున్న వైద్యాధికారి సద్దాం


మాట్లాడుతున్న వైద్యాధికారి సాగర్

ఇచ్చోడ: కుష్ఠు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. సోమవారం ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: చర్మంపై స్పర్శలేని మచ్చలు, చర్మం మందంగా మారితే వైద్యులను సంప్రదించాలని మెడికల్ ఆఫీసర్ భీంరావ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు కుష్ఠుపై అవగాహన కల్పించారు. ఈనెల 16 నుంచి 31 వరకు ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈవో సూర్యప్రకాష్, ఉల్దారాణి, దేవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో లెప్రసి సర్వేను వైద్య సిబ్బంది నిర్వహించాలని నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి మహమ్మద్ సద్దాం కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసి సర్వేపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇంటింటికీ తిరుగుతూ సర్వే చేయాలన్నారు. చర్మం మొద్దు బారడం లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. వైద్య సిబ్బంది హరికుమార్ గౌడ్, రాం నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలి

నేరడిగొండ: అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని తహసీల్దార్ సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన జూనియర్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వరి, ఆర్ఐ నాగోరావు, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, జూనియర్ అసిస్టెంట్‌లు రవి, రాజారాం, షకీల్ పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోను కలిసిన ఎంపీపీ


పూలమొక్కల అందజేస్తున్న ఎంపీపీ

నేరడిగొండ: ఐటీడీఏ పీవో చాహత్ భాజ్‌పాయ్‌ను నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఉట్నూర్‌లోని ఆమె చాంబర్‌లో పూలమొక్క అందజేశారు. గిరిజనుల అభివృద్ధి, పోడు పట్టాలపై చర్చించారు.

గంజాయిని అరికట్టాలి

బోథ్: గంజాయి విక్రయాలను అరికట్టాలని బోథ్ సర్పంచ్ సురేందర్ కోరారు. సాక్షిలో ప్రచురితమైన 'గంజాయి మత్తులో యువత' కథనానికి స్పందించిన ఆయన సోమవారం మాట్లాడారు. గంజాయి వల్ల యువత చెడిపోతుందని, బెల్ట్‌షాపుల వల్ల యువత మద్యానికి బానిసవుతున్నారని తెలిపారు. మహారాష్ట్ర నుంచి గంజాయి రవాణా సాగుతుందన్నారు. పోలీసులు నిఘా పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను తొలగించాలన్నారు.

ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

నేరడిగొండ: అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం తపాలాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని కుమారి గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మందుల రమేశ్ గ్రామస్తులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగులు, సిబ్బంది, సర్పంచ్ రాజు యాదవ్ పాల్గొన్నారు.


జెండాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

బోథ్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచులకు ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ రెడ్డిలు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కరూ దేశభక్తి చాటాలన్నారు. అనంతరం తహసీల్దార్ సుభాష్ చంద్రను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, విజయ్, బాబుసింగ్, జుగాదిరావ్, మహిపాల్, అల్లకొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రతిజ్ఞ

బోథ్: మేరి మాటి.. మేరి దేశ్ కార్యక్రమంలో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం వలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. దేశ సమైక్యత కాపాడాలని, 2047 కల్లా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. సొనాలలోని వివేకానంద పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు జాతీయ జెండాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్ రెడ్డి, దీప, కార్తీక్, అధ్యాపకులు ముత్యం, సతీష్, ప్రసాద్, నరేశ్, రాజేశ్వర్, సుమేర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ రుణాలు అందించాలి

తలమడుగు: బీసీలకు అందిస్తున్న రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తలమడుగు మండలంలో 813 దరఖాస్తులు వస్తే 395 మాత్రమే ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని, మిగతా వాటిని పెండింగ్ ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు కలాల శ్రీనివాస్, మేకల రవికాంత్, అసం రవీందర్, సాంబశివ్, రమాకాంత్, పురుషోత్తం, నవీన్, ప్రవీణ్, రాములు, రాము, శ్రీనివాస్, లస్మన్న, రవి, సంతోష్, మల్లయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పకడ్బందీగా దరఖాస్తుల పరిశీలన

నేరడిగొండ: గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సమద్ తెలిపారు. సోమవారం మండలంలోని వడూర్, బుద్దికొండ గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో సర్వే ఎంతో కీలకమన్నారు. దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. రేకుల ఇల్లు, పెంకటింట్లో ఉంటున్నారా? లేదా? అనే వివరాలను సేకరించాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి నర్సారెడ్డి, పంచాయతీ సిబ్బంది రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.


సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో అబ్దుల్ సమద్

'ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి'

నేరడిగొండ: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వీడీసీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం తహసీల్దార్ సంతోష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం పలువురు దరఖాస్తులు చేసుకోగా.. అధికారులు అర్హుల జాబితా రూపొందించారని పేర్కొన్నారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే అధికారులు తెలియజేయాలన్నారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో షేక్ బాబా, ఎం.లచ్చన్న, విజయ్‌రెడ్డి, కపిల్, ఆడె వసంత్‌రావు, గాజుల రాజన్న, గంగాధర్, బాత్రే శేఖర్ పాల్గొన్నారు.

తుడుందెబ్బ నాయకులపై చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి: ఎంపీ సోయం బాపురావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు కోడప సోనేరావ్‌పై దాడి చేయించిన తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్, జిల్లా కమిటీ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ చౌక్ వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాయిసెంటర్ వ్యవస్థ, పటేల్ వ్యవస్థ ఐక్యంగా ఉందని, తుడుందెబ్బ నాయకులు ఆదివాసీ జాతిని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎస్సై సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, కోడప నగేశ్, మెస్రం నాగ్‌నాథ్, మడావి భీంరావ్, చిత్రం రాము, కోడప భీంరావ్, ముఖడే ఉత్తం పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ఉట్నూర్‌రూరల్: కొలాం సంఘం మాజీ అధ్యక్షుడు కొడప సోనేరావుపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ కొలాం సంఘం నాయకులు సోమవారం ఉట్నూర్‌లో నిరసన తెలిపారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బాపురావు, మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం ముకుంద్‌రావు, మోకాశి, భీంరావు, మారుతి, మానిక్‌రావు, కొడప మోతీరాం, టేకం వసంత్‌రావు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న ఆదివాసీ నాయకులు

'సమస్యలు పరిష్కరించడంలో విఫలం'

ఇంద్రవెల్లి: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బుద్ధనగర్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దళితులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చాలేదన్నారు. పేద దళితులను గుర్తించి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక మంది వృద్ధులు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ రావడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, సోమసే వెంకట్‌రావ్, చహకటి మానిక్‌రావ్, సోన్‌కాంబ్లే జితేందర్, భగవాన్, దవలే ప్రశాంత్, సూర్యవంశీ ఉత్తం, సంజీవ్ పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న వెడ్మ భొజ్జు

అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్: తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని గడియార్ మైలా కాలనీలో సోమవారం పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ బీజేపీ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, అజయ్, అశ్రఫ్, కౌన్సిలర్ సలీం, రామేశ్వర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

చట్టాలను గౌరవించాలి

బజార్‌హత్నూర్: ప్రతిఒక్కరూ చట్టాలను గౌరవించాలని బోథ్ సీఐ భీమేష్ అన్నారు. సోమవారం మండలంలోని దేగామ, బజార్‌హత్నూర్‌లో నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత కాల్స్‌కి సమాధానం ఇవ్వద్దన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, సర్పంచ్ దుర్వ లక్ష్మణ్, ప్యాక్స్ చైర్మన్ వెంకన్న, కానిందే రాజారాం, మడ్డే అశోక్, చట్ల విలాస్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆదిలాబాద్: మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా మహిళ సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీలో నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ శిక్షణ కేంద్రంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల గురించి పూర్తిగా తెలిసినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, పుష్పవేణి, కోటేశ్వర్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న యశోద

సమాచారం

అన్నదానం

ఉట్నూర్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లా సుదూర మారుమూల ప్రాంతాల నుంచి ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చేందుకు వెడ్మ భొజ్జన్న బువ్వ కార్యక్రమంలో భాగంగా అన్నదాన నిర్వహించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖయ్యుం తెలిపారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట అన్నదానం నిర్వహించారు.

బాధ్యతల స్వీకరణ

బోథ్: బోథ్ మండల తహసీల్దార్‌గా సుభాష్‌చంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన అతికోద్దిన్ బదిలీ కావడంతో, ఆయన స్థానంలో సుభాష్‌చంద్ర బోథ్‌కు బదిలీపై వచ్చారు.

విరాళం

జైనథ్: మండలంలోని గూడ గ్రామానికి చెందిన ఎంపిటీసీ తోట రమ రమేశ్ ఉదారత చాటుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన టైలు, బెల్ట్‌లు, ఐడీ కార్డుల కోసం రూ. 7వేలు, మధ్యాహ్న భోజన వంట పాత్రల కోసం రూ. 10వేలు, మైక్ సెట్ కోసం రూ. 20వేలు విరాళంగా అందించారు.

బెల్టులు, ఐడీ కార్డులు అందజేత

ఎదులాపురం: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రణదీవేనగర్ విద్యార్థులకు ఓ ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ సోమవారం బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లూరి భూపతి రెడ్డి, వినోద్ రెడ్డి, దేవన్న, సంగీత, శ్రీహరిబాబు పాల్గొన్నారు.

వీహెచ్‌ను కలిసిన మున్నూరుకాపు నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా పర్యటనకు వచ్చినా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీహెచ్ హన్మంత్‌రావ్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు మర్యదపూర్వకంగా కలిసి, ఆయనను సన్మానించారు. నాయకులు విఠల్, కలాల శ్రీనివాస్, శశికాంత్, గంగాధర్, దేవిదాస్, తిరుపతి పాల్గొన్నారు.

మహేశ్వర్ రెడ్డిని కలిసిన నాయకులు

బోథ్: ఇటీవల బీజేపీలో చేరిన మహేశ్వర్ రెడ్డిని సోమవారం గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సుభాష్ సూర్య, ఆడె మానాజీ, సూర్యకాంత్ గిత్తే, మాధవ్ రావు ఆమ్టే, అశోక్ రెడ్డి, జక్కుల వెంకటేశ్ పాల్గొన్నారు.

పరామర్శ

తలమడుగు: మండలంలోని పల్లి (కె) గ్రామానికి చెందిన అనుపట్ల ఈరన్న ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

తాంసి: భీంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ పరామర్శించారు. మండలంలోని నిపాని, వడూర్ గ్రామాలకు చెందిన షేక్ షరీఫ్, నడిపి ఊశన్న అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పిప్పల్‌ధరిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఖండాల గ్రామ పంచాయతీ సభ్యులు సోమవారం తీర్మానం చేశారు. మారుమూల గ్రామాలకు మండలం దూరంగా ఉండడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు.

పర్సు అందజేత

బజార్‌హత్నూర్: మండలంలోని అందుగూడ గ్రామానికి చెందిన ముకాడే సంతోష్ సోమవారం ఇచ్చోడకు వెళ్తున్న సమయంలో కడెం వంతెన వద్ద తన పర్సు పోగొట్టుకున్నాడు. గిర్నూర్ గ్రామానికి చెందిన మేకల జనార్దన్‌కు పర్సు దొరకడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెచ్‌వో మోహన్ సమక్షంలో పర్సును ముకాడే సంతోష్‌కు అందజేశారు.

కొనసాగుతున్న దీక్ష

బోథ్: బోథ్‌ను డివిజన్‌గా చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న దీక్షలు సోమవారం 29వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు కూర్చున్నారు. వీరికి పలువురు నాయకులు, సంఘాలు సభ్యులు సంఘీభావం ప్రకటించారు. డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణ కోసం మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (ఆర్టీసీ) ఆదిలాబాద్ రీజినల్ పీహెచ్‌బీ డ్రైవర్స్, క్లీనర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దపల్లి సాయికుమార్, గుమ్ముల సతీష్, ఉపాధ్యక్షులుగా పొచ్చన్న, గోవింద్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శులుగా అనిల్, ప్రీతమ్ రెడ్డి, కోశాధికారులుగా ఎజాజ్, చైతన్య రెడ్డి, సలహాదారులుగా మంజుర్, సతీష్‌లను ఎన్నుకున్నారు.

పీహెచ్‌సీలను ఏర్పాటు చేయండి


వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

బోథ్: సొనాల మండల కేంద్రంగా ఏర్పాటు అయినందున ధన్నూర్, మర్లపెల్లి గ్రామాల్లో పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలని బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు సోమవారం తహసీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. సొనాల మండలాన్ని ఏర్పాటు చేస్తే ఫైనల్ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.